నినాదం
నిఖార్సైన జర్నలిజం
కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి
శుక్రవారం, 14 ఆగస్టు 2026

## న్యాయస్థానం మందలించిన స్పందించరా..!

### సంక్షేమ పథకాల కొనసాగింపు పై ప్రజల్లో ఆందోళన...

### కౌంటర్ దాఖలు చేయని ప్రభుత్వం పై మండిపడుతున్న ప్రజలు..

### బీఆర్ఎస్ మహిళా నేత శిరీష ఆకినపల్లి..

02



జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం):రాష్ట్రంలో కొనసాగుతున్న రైతుబంధు ఆసరా పింఛన్ లాంటి పథకాలను తీసేసిన కూడా ప్రభుత్వం మౌనం వహిస్తుందా అని టిఆర్ఎస్ మహిళా నేత ఆకినపల్లి శిరీష ప్రభుత్వాన్ని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడపిల్లల కోసం పెద్దన్న లాగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకా లతోపాటు ఆసరా పింఛన్ రైతుబంధు దళిత బంధు పథకాలను అందించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపారని ఆమె తెలిపారు.



## స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన

### 1,500 మందితో

### ఘనంగా సామూహిక గానశీ


# ఎన్టీపీసీ రామగుండం..!!

గోదావరిఖని ఆగస్టు 13 (నినాదం):రామగుండం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో సెయింట్ క్లేర్ స్కూల్‌లో గురు వారం దేశభక్తి ఉట్టిపడేలా సామూహిక 'వందే మాతరం' గానం, 'వందే మాతరం' ఆకృతి ఏర్పాటు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ఎన్టీపీసీ ఈడీ (ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, ప్రముఖులు, విశిష్ట అతిథులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

### దేశభక్తి నినాదాలతో మార్మోగిన ప్రాంగణం

కార్యక్రమంలో సుమారు 1,500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్టీపీసీ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులంతా సమన్వయంతో నిలబడి 'వందే మాతరం' ఆకృతిని రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ స్థాయిలో రూపొందించిన ఈ ఆకృతి చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి

02




ఏకకంఠంతో 'వందే మాతరం' గీతాన్ని ఆలపించారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం దేశభక్తి భావనతో నిండిపోయింది.

## సర్కార్ భూములపై కన్ను...

### శత్రాజుపల్లిలో ప్రభుత్వ భూమిపై ఆక్రమణ

### మాజీ జెడ్పీటీసీ నాగినేని ఫిర్యాదు



02

ముత్తారం ఆగస్టు 13( నినాదం):పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం శాత్రాజు పల్లెలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి మాజీ జెడ్పిసి నాగినేని జగన్మోహన్ రావు షాత్రాజ్ పల్లెలో 21.26 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికిని అధికారులు మొద్దు నిద్రలో వీడడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ భూములు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామంలో 615, 617,618 సర్వే నంబర్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇచ్చిన పాసుబుక్కులు వాటితో పాటుగా అంతిమ పట్టా కాగితాలు ఉన్నవారికి ధరణి పీరియడులో కొంతమందికి ఈ పాస్బుక్కులు ఇచ్చి మరి కొంతమందికి ఈ పాస్ బుక్కులు ఇవ్వలేదు. ఎలాంటి పాసుబుక్కులు అంతిమ పట్టా కాగితాలు లేనివారికి అక్రమంగా పాస్ బుక్ ఇచ్చారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

### జాతీయ స్ఫూర్తిని చాటిన బీజేపీ శ్రేణులు,

### పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

02

కరీంనగర్, ఆగస్టు13(నినాదం)స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం చొప్పదండి పట్టణం, తిమ్మాపూర్ మండ లంలో బీజేపీ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ర్యాలీలు ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## అవినీతిరహిత పాలన అందించడమే ప్రణవ్ లక్ష్యం

### ఇల్లంతకుంట దేవస్థానం

### మాజీ చైర్మన్ దేశిని కోటి

### యువనేత జన్మదిన పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం) :హుజురాబాద్ నియోజక వర్గం లో రాబోయే కాలంలో కాబోయే నాయకుడు జనం మెచ్చిన నేత ప్రణవ్ బాబు అని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. ఆగస్టు 15 ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గల దేశిని స్వప్నకోటి ఇంటి వద్ద హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ జనం గుండెల్లో కొలువుదీరిన గొప్ప నాయకుడు ప్రణవ్ బాబు అని అన్నారు.



02

# అవినీతిరహిత పాలన అందించడమే ప్రణవ్ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన పనులు తాను చేసుకుంటూ 10 మందికి సహాయం దుతూ మనసున్న నేతగా ప్రణవ్ ప్రజల ఆశీస్సులు పొందుతున్నాడని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం కాబోయే నాయకుడు యువనేత ప్రణవ్ అని అన్నారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ ఎలాంటి గర్వం లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ అందరివాడు గా ప్రణవ్ బాబు నిలుస్తున్నాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చందా రాజు మాచర్ల రాజు కుతాడి తిరుపతి ఒగ్గు రమేష్ పాతకాల మౌనిక అనిల్ ఏగీత సుజాత అశోక్ యాట్ల సునీత అశోక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న మర్రి రామ్ రెడ్డి పంజాల అజయ్ పెద్ది కుమార్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడిగా గుర్తింపులి

రాజకీయంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజాధారణ పొంది ఈ ప్రాంత ఆశాకిరణంగా భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తున్న మంచి నాయకుడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి..ఈ నెల ఆగస్టు 15 ప్రణవ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు బుడిగే శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయ కులు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి గారు మాజీ కౌన్సిలర్ శ్రీహరి వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్ ఆడెపు దేవరాజ్ రాజేష్ రాజకుమార్ ఏం సి డైరెక్టర్ సూర్య రాజేశ్వరరావు తిరుపతి రెడ్డి దేవస్థాన డైరెక్టర్ చిరంజీవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పోటీ పరీక్షల అభ్యర్థులకు అండగా..

## పుస్తకాల కొనుగోలుకు రూ.1.51 లక్షల విరాళం

### శ్రీనివాస్, కిరణ్మయి దంపతుల చేయూత



కామారెడ్డి, ఆగస్టు 13 (నినాదం): కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన శ్రీ టౌన్ బిల్డర్ శ్రీనివాస్ (చిగులపల్లి), శ్రీమతి కిరణ్మయి దంపతులు రూ.1,51,000 విరాళాన్ని అందజేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం అవసరమైన పుస్తకాల కొనుగోలుకు ఈ విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.అడగగానే ఉదారంగా స్పందించి విరాళాన్ని అందించిన శ్రీనివాస్, కిరణ్మయి దంపతులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.౦౦



# స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన ఎన్‌టీపీసీ రామగుండం..!!

మొదటి పేజి తరువాయి

ఐక్యతకు ప్రతీకగా ఘన కార్యక్రమం

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యత, జాతీయ గర్వానికి ప్రతీకగా నిలిచింది. యువతలో దేశభక్తి భావాలను మరింత పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరానికి చేరువ చేస్తూ ఎన్‌టీపీసీ రామగుండం నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిలోనూ జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేసింది.

# సర్కార్ భూములపై కన్ను...

మొదటి పేజి తరువాయి

అసలు 615 617 618 సర్వే నెంబర్లలో మొత్తం ఎన్ని ఎకరాల భూమి ఉంది ఎన్ని ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చినారు ఇంకా ఎన్ని ఎకరాల మిగులు భూమి ఉంది అనే దాని పై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్ అండ్ బి రోడ్ ఖమ్మం పల్లి ఓడేడు పోయే రోడ్డుకు ఇరు వైపులా ప్రభుత్వ భూమి అని హెచ్చరికల బోర్డు పెట్టడం జరిగినది కానీ భూమికి హద్దులు నిర్ణయించ లేదు. ఈ ప్రభుత్వ భూములను ఆక్రమణదారులు అక్రమించుకొని లక్షలాది రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపున ప్రభుత్వ హెచ్చరికల బోర్డు పెట్టిన ప్రభుత్వ భూమి ఎంత అనేది హద్దులు నిర్ణయించి ప్రభుత్వ రికార్డులో నమోదు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ ఖమ్మం పల్లి ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే ధరణి పీరియడ్లో అక్రమంగా పట్టాలు చేసుకున్న వారిని గుర్తించి భూమి పట్టాలు రద్దు చేయాలని కలెక్టర్ ని ప్రజలు కోరుతున్నారు.

# న్యాయస్థానం మందలించిన స్పందించరా..

మొదటి పేజి తరువాయి

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని రాబోయే రోజుల్లో మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. నిజాలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు గద్దె దించుతారని ఆమె అన్నారు. సంక్షేమ పథకాలపై హైకోర్టు మందలించిన కనీసం కౌంటర్ దాఖలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి న్యాయస్థానానికి సమాధానం చెప్పాలని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# మండల సోషల్ మీడియా ఇన్‌చార్జీల నియామకం



మల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం): మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సోషల్ మీడియా కన్వీనర్లుగా రాఘవపేట్ గ్రామానికి చెందిన నత్తిరామ్, వేంపల్లి గ్రామానికి చెందిన పోతు శేఖర్‌ను నియమించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు సోషల్ మీడియా ఇన్‌చార్జీలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, కాంంర్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

మొదటి పేజి తరువాయి

జాతీయ స్ఫూర్తిని చాటిన బీజేపీ శ్రేణులు, పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడంతో పాటు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఇల్లు, కార్యాలయం, వ్యాపార సముదాయాలపై జాతీయ పతాకాన్ని గర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

యువత, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా నిర్వహించుకోవాలని కోరారు. జాతీయ పతాకం పట్ల గౌరవం, దేశం పట్ల బాధ్యతను భావితరాల్లో పెంపొందించే కార్యక్రమంగా హర్ ఘర్ తిరంగా నిలుస్తుందని అన్నారు.

చొప్పదండి ర్యాలీలో కార్యక్రమ ఇన్‌చార్జి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్‌కుమార్, కౌన్సిలర్లు రాజన్నల రాజు, జిట్టా మంగ--కుమార్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు సంగ నరేష్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తదితర నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తిమ్మాపూర్‌లో జరిగిన ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్‌చంద్ర, మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణవ్‌ను విమర్శిస్తే సహించేది లేదు..

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి



జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం) :రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఒక్క ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ ఇవ్వలేని దౌర్భాగ్య ప్రభుత్వాన్ని నమ్మకనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడుతుందని నమ్మి అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందని జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అలాంటి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా అడ్డుకుంటూ ప్రభుత్వంపై విమర్శలు చేయడమే హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మమ్మల్ని గెలిపించకపోతే మా శవయాత్రకు రండి అంటూ ప్రజలను మోసం చేసి గెలుపొందిన కౌశిక్ రెడ్డి నిజాయితీగా నిస్వార్ధంగా అవినీతి లేకుండా ప్రజాసేవ చేస్తున్న నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు పై రాష్ట్ర ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ప్రజాక్షేత్రంలో తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు. మంచితనాన్ని చేతగానితనం అనుకుంటే నష్టపోయేది బిఆర్ఎస్ నాయకులే అని ఆయన అన్నారు. సంస్కారవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చిల్లర రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీలో లేదని మా నాయకుడు ఆదేశిస్తే మేము కూడా మీ కన్నా గట్టిగా మాట్లాడతామని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ నుండి భారీ మెజార్టీతో ప్రణవ్ బాబు గెలుస్తున్నాడని ప్రజల మద్దతు ఆయనకు ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై ప్రణవ్ బాబును గానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మానుపాటి సూర్య నాయినేని రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండా తో ర్యాలీ

జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో 500 మీటర్ల జాతీయ జెండా తో డిగ్రీ కళాశాల నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మన జాతీయ జెండా కేవలం మూడు రంగుల వస్త్రం కాదని, ఇది మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీక, మన దేశ ఐక్యతకు చిహ్నం, కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతిరూపం అని కొనియాడారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, మన దేశంపై ఉన్న గౌరవాన్ని, దేశభక్తిని ప్రపంచానికి చాటాలని,మన జెండాను గౌరవించడం అంటే మన దేశాన్ని గౌరవించడం. మన దేశాన్ని బలంగా స్వచ్ఛంగా, అభివృద్ధి చెందిన భారతదేశంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జావీద్, కౌన్సిలర్లు చందా రాజు మాచర్ల రాజు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరుశురాం, నాయకులు ఆకుల రాజేందర్ జీడి మల్లేష్ పాల్గొన్నారు.




# బెదిరింపులతో డబ్బుల వసూళ్లు..

## –ఆత్మహత్యకు ప్రేరేపణ కేసులో ఇద్దరి అరెస్ట్

ఆర్.టి.ఐ ద్వారా ఉద్యోగ వివరాలు సేకరించి బెదిరింపులు - డబ్బుల డిమాండ్.

ఆత్మహత్యకు ప్రేరేపణ కేసులో ఇద్దరి అరెస్ట్ - కోర్టులో హాజరు.

ప్రెస్ రిపోర్టర్లుగా ముసుగులో పలువురిని బెదిరించి డబ్బుల వసూళ్లు.

వివరాలు వెల్లడించిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్.




కామారెడ్డి రూరల్,ఆగస్టు 13 ( నినాదం ) : కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ క్రైం నం.693/2024లో చేపూరి శిరీష ఆత్మహత్య కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.ప్రభుత్వ ఉద్యోగం,జీతం,సర్వీస్ వివరాలను ఆర్.టి.ఐ ద్వారా సేకరించి,ఉద్యోగం కోల్పోయేలా చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసి మానసికంగా వేధించినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయి.దీంతో కేసును ఆత్మహత్యకు ప్రేరేపణ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులో ఏ2 ఇందూరి సిద్దా గౌడ్,ఏ3 లాండే భాస్కర్‌లను 13.08.2026న కామారెడ్డి ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా,నేరానికి సంబంధించిన కీలక విషయాలను వెల్లడించినట్లు తెలిపారు.అనంతరం వారిని కామారెడ్డి న్యాయస్థానంలో హాజరుపరిచారు. దర్యాప్తులో నిందితులు తమను ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,రియల్ ఎస్టేట్ వ్యక్తులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడైంది.వారిపై ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని,అధికారులకు ఫిర్యాదులు చేస్తామని,ఉద్యోగాలు పోయేలా చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు లభించాయి.ఇలాంటి బెదిరింపులు,డబ్బుల వసూళ్లకు సంబంధించికామారెడ్డి,యల్లారెడ్డి,దోమకొండ,గాంధారి,దేవునిపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలోనూ పలు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో తేలింది.ప్రస్తుత కేసులో కూడా ఇదే విధమైన పద్ధతిలో మృతురాలిపై ఒత్తిడి,బెదిరింపులు,మానసిక వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# మున్సిపల్ నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం..

మెట్ పల్లి ఆగస్ట్ : 13 ( నినాదం):మున్సిపల్ నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ నాయక్‌ను మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, బర్ల లక్ష్మన్ ఆధ్వర్యంలో సిబ్బంది సురేష్ నాయక్‌ను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతోపాటు, పారిశుధ్య కార్మికుల సమస్యలు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సిబ్బంది సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో శానిటరీ జవాన్లు ముజీబ్, నరేష్, శేఖర్, నాయక్, అనిల్, శ్రీను, సంజీవ్, రాజేష్, రమేష్, అమర్, ప్రశాంత్, నిజాం, అశోక్‌తో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రయోజనం




భిక్కనూరు, ఆగస్టు 13 (నినాదం):బిక్కనూర్ పోలీస్ స్టేషన్ లో సమాచార హక్కు చట్టం-2005 అవగాహన పుస్తకం, కరపత్రాన్ని ఎస్సై అనిల్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భవాని రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీం, ఏ. రవికుమార్, శ్రీనివాసరావు, ఏ. సాయికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కు ఉపాధ్యాయులు వినతి పత్రం



ధర్మారం ఆగస్టు 13 (నినాదం) :ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి తాహసిల్దార్ ద్వారా మేమోరండం సమర్పించారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న డీఎలు వెంటనే విడుదల చేయాలని జీవో 25 ను సవరించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ చతిసడ్ ఝార్ఖండ్ పంజాబ్ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారని కావున వెంటనే మన రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం వెంటనే అమలు చేయాలని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాలు వెంటనే రూపొందించి హెల్త్ కార్డు విడుదల చేయాలని ఉపాధ్యాయులకు రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు రెండు వేల కోట్ల ను విడుదల చేయాలని కోరుతూ ఈరోజు తాసిల్దార్ శ్రీనివాస్ కు మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి కనకయ్య శేషగిరి రావు శ్రీనివాస్ సుభాషిని మహ మూద్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంఘానికి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..!!!

## డీలర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం :

## నూతన అధ్యక్షుడు మచ్చ రవీందం

కమాన్‌పూర్, ఆగస్టు 13 (నినాదం):కమాన్‌పూర్ మండల రేషన్ డీలర్ల సంఘానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడిగా గుండారం గ్రామానికి చెందిన మచ్చ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీలో ఉపాధ్యక్షుడిగా జంగపల్లి ఎర్రయ్య (పేరాపల్లి), కోశాధికారిగా ఈదునూరి శంకరమ్మ (కమాన్‌పూర్), కార్యదర్శిగా ఆబిడి తిరుపతమ్మ (జూలపల్లి), ప్రధాన కార్యదర్శిగా కేశెట్టి చంద్రశేఖర్ (కమాన్‌పూర్) ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా..కేశెట్టి శ్రీనివాసు, కటకం నారాయణ, గంధం కృష్ణ, మేకల స్వామి, ఆబిడి తిరుపతమ్మ, తాటిపల్లి భూమయ్య, పంతకాని రవి, మల్లేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### డీలర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మచ్చ రవీందర్ మాట్లాడుతూ.. మండలంలోని రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. డీలర్ల హక్కులు, సంక్షేమం కోసం అవసరమైన పోరాటాలు చేపడతానని పేర్కొన్నారు. తనను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రేషన్ డీలర్లందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం



బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, డీలర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మచ్చ రవీందర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు షూల పంపిణీ




చింతలమానేపల్లి ఆగస్టు 13(నినాదం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షూలను గురువారం పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ టొంబ్రే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రసాద్ విద్యార్థులకు తమ చేతుల మీదుగా షూలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేరపల్లిలో కొత్త పింఛన్లకు

# దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

## అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

## సర్పంచ్ బొంగోని సదయ్య

కమాన్ పూర్ ఆగస్టు 13 (నినాదం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకం కింద నూతన పింఛన్ల మంజూరుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం పేరపల్లి గ్రామంలో ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులైన ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ప్రభుత్వం సూచించిన అవసరమైన పత్రాలను సమర్పిస్తూ పేరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారికి పింఛన్లు మంజూరు అవుతాయని సర్పంచ్ తెలిపారు.

### అర్హులు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన ప్రజలు ఎలాంటి ఆలస్యం చేయకుండా అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సర్పంచ్ బొంగోని సదయ్య సూచించారు.

